బాలికలు అన్నింటా ముందుండాలి

- న్యాయమూర్తి ప్రభాకర్
- ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం

గద్వాల అర్బన్, జనవరి 24: అమ్మాయిలు అన్నిరంగాల్లో ముందుండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, జిల్లా న్యాయమూర్తి ప్రభాకర్ పేర్కొన్నారు. జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని కేజీబీవీ, కాలేజీలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ.. అమ్మాయిలు బాగా చదువుకొని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, వారి ప్రాంతానికి మంచిపేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. తమ హక్కులు, బాధ్యతలు తెలుసుకొని ఇప్పటినుంచే భవిష్యత్‌కు పునాదులు వేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో లక్ష్మణ్, నర్సింహులు, డీసీపీవో నర్సింహ, ప్రిన్సిపాల్ శ్రీదేవి తదితరులు ఉన్నారు.

ప్రతిభా విద్యార్థులకు బహుమతుల ప్రదానం

వనపర్తి టౌన్, జనవరి 24 : జాతీయ బాలికల దినోత్సవ వేడుకలను జిల్లా కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ హాజరై సంతక సేకరణ ముందుగా చేపట్టారు. పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్‌ను ఆయన తిలకించారు. అనంతరం పాఠశాలలో నిర్వహించిన కబడ్డీ, డ్రాయింగ్, వ్యాసరచన, స్లోగన్ రైటింగ్, సైన్స్ ఫెయిర్ ప్రదర్శనలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు అదనపు కలెక్టర్ బహుమతులను అందజేశారు.

బాలికల ఉన్నత పాఠశాలలో..

జిల్లా కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. పదో తరగతిలో వందశాతం హాజరు, ప్రతిభ కనబర్చిన విద్యార్థులు, చిత్రలేఖనం, పాటలు, నృత్యం, ఉపన్యాసం, వ్యాసరచన తదితర అంశాల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో జిల్లా బాలికల విద్యాభివృద్ధి అధికారి సుబ్బలక్ష్మి, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి రామ మహేశ్వర్‌రెడ్డి, జిల్లా క్రీడల అధికారి సుధీర్‌రెడ్డి, సీడీపీవో కృష్ణచైతన్య, కేజీబీవీ ఎస్‌వో లోహిత, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు భాస్కర్, రాంబాబు, వాణి, సలోమి, సుమ, ప్రమీల, బాలికల పాఠశాల హెచ్‌ఎం ఉమాదేవి, చెన్నపద్మ ఉన్నారు.

గద్వాల జిల్లా కేంద్రంలో..

గద్వాలటౌన్, జనవరి 24 : జాతీయ బాలికల దినోత్సవాన్ని జిల్లా కేంద్రంలోని కళాశాలలు, పాఠశాలల్లో బుధవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఉత్సవాల్లో భాగంగా ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థినులు ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులుగా వ్యవహరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఇమ్మానియేల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మల్దకల్ మండలంలో..

మల్దకల్, జనవరి 24 : మండలంలోని పాల్వాయి ప్రాథమిక పాఠశాలలో బుధవారం వన్‌ఫర్ వన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం కుసుమలత అధ్యక్షతన ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు పరీక్షల ప్యాడ్లు, పెన్నులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షురాలు సులామీతమ్మ, సభ్యులు జయంతుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భరోసా ఆధ్వర్యంలో..

ఉండవెల్లి జనవరి 24: ఎస్పీ రితిరాజ్ ఆదేశాల మేరకు మండలంలోని కలుగోట్ల కేజీబీవీలో భరోసా ఆధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భరోసా కోఆర్డినేటర్ శివానీ విద్యార్థులను ఉదేశించి మాట్లాడారు. బాలికలకు గుడ్ టచ్, బ్యాడ్‌టచ్ గురించి పూర్తి అవగాహన ఉండాలన్నారు. కార్యక్రమంలో భరోసా కేంద్రం సిబ్బంది, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

మదనాపురం మండలంలో..

మదనాపురం, జనవరి 24 : మండలంలోని నెలివిడి గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం బీఎస్సీ విద్యార్థినులు బుధవారం బాలికల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామీణ కుటుంబ స్థితిగతులపై అధ్యయనం చేస్తున్నారు. ఇందులో భాగంగా మదనాపురం కేవీకే శాస్త్రవేత్త అనిత ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. అంతర్జాతీయ విద్యాది నోత్సవం, బాలికల దినోత్సవ కార్యక్రమాలను రావేఫ్ విద్యార్థినులు నిర్వహించారు. సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తూ, బాలురు బాలికల మధ్య అసమానతలను దూరం చేసే విధంగా అందరూ కృషి చేయాలని ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో విద్యార్థినులు మేఘన, రసజ్ఞ, రచన, సుష్మ, చరణ్య, గీత, పావని, మోహిని, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

ధరూర్ కేజీబీవీలో..

ధరూరు, జనవరి 24 : జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా బాలల సంక్షేమ సమితి చైర్మన్ సహదేవుడు మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్‌వో యాదమ్మ, బాలల సంక్షేమ సమితి సభ్యుడు జయభారతి, జిల్లా బాలల సంరక్షణాధికారి నర్సింహ, ఉమెన్ హబ్ జోత్స్న, ఐసీపీఎస్ చిట్టెమ్మ, సిబ్బంది ప్రకాశ్, లక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఎల్కూర్‌లో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే బండ్ల పరామర్శ

మల్దకల్, జనవరి 24 : మండలంలోని ఎల్కూర్ గ్రామంలో విశ్రాంత వీఆర్‌వో రాఘవేంద్రరావు అనారోగ్యంతో మంగళవారం రాత్రి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి బుధవారం గ్రామానికి చేరుకొని మృతుడికి పూలమాలతో నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ యన వెంట జెడ్పీటీసీ ప్రభాకర్‌రెడ్డి, రామన్ గౌడ్, చక్రధర్‌రెడ్డి, సతీశ్, రామచంద్రా రెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు హైదర్ అలీ, భాస్కర్, మహేశ్ ఉన్నారు.

పీజేపీ క్యాంప్‌లో..

గద్వాల అర్బన్,జనవరి 24 : జిల్లా కేంద్రంలోని బుర్ధాపేట కాలనీకి చెందిన విజయ్ భాస్కర్ పీజేపీ క్యాంప్‌లోని పర్యవేక్షణ ఇంజినీరింగ్ కార్యాలయంలో టెక్నికల్ అధికారిగా విధులు నిర్వహిస్తున్నాడు. నాలుగు రోజుల కిందటస్నేహితులతో కలిసి తిరుపతికి వెళ్లారు. దర్శనం అనంతరం గుండెపోటుతో మంగళవారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి బుధవారం జిల్లా కేంద్రంలోని విజయ్ భాస్కర్ ఇంటికి వెళ్లి మృతిదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట జెడ్పీటీసీ ప్రభాకర్ రెడ్డి, నాయకులు విక్రంసింహారెడ్డి, సతీశ్, రమేశ్‌రెడ్డి, భాను ప్రకాశ్‌రెడ్డి, చంటి ఉన్నారు.

చిన్నబాలయ్య సేవలు చిరస్మరణీయం

బాలయ్య సంస్మరణ సభలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్

వనపర్తి టౌన్, జనవరి 24 : గంధం చిన్న బాలయ్య సేవలు చిరస్మరణీయమని జెడ్పీ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో బుధవారం దివంగత చిన్న బాలయ్య సంస్మరణ సభను నిర్వహించారు. ఈ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ చిన్నబాలయ్య విద్య రంగం, సామాజిక రంగం, ఆధ్యాత్మిక రంగానికి ఎన్నో సేవలు చేశారన్నారు. వనపర్తి పట్టణంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు, వనపర్తిలోని ఆలయాలు, మసీదులు, చర్చిలకు విరాళాలు ఇచ్చారని గుర్తుచేశారు. కార్యక్రమంలో సాహితీ కళావేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్‌గౌడ్, సుందరయ్య విజ్ఞాన కేంద్రం కార్యదర్శి వినయ్‌కుమార్, సీపీఎం నాయకులు జబ్బార్, నాగేశ్వర్, డాక్టర్ మురళీధర్, జనజ్వాల, నాగరాజు, రాజారాంప్రకాశ్, రాములు, గట్టయ్య, చెన్నకేశవులు, రమాకాంత్, వెంకట స్వామి ఉన్నారు.

తాగునీటి సమస్యలు తలెత్తొద్దు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

- ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

కొత్తకోట, జనవరి 24 : గ్రామాల్లో వేసవిని దృష్టిలో పెట్టుకొని తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కొందరు ప్రజాప్రతినిధులు ఇటీవలే పనులు చేశామని, వాటికి బిల్లులు చెల్లించాలని, గ్రామాలపై దృష్టి సారించాలని ఎమ్మెల్యేకు విన్నవించారు. పాత బిల్లులు, శంకర సముద్రానికి నీటి విడుదల కోసం సీఎం దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మె ల్యే హామీ ఇచ్చారు. గ్రామాల్లో విద్యుత్ సమస్యలతోపాటు తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని అధికారులకు ఎంపీపీ గుంతమౌనిక సూచించారు. సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రావణ్‌కుమార్‌రెడ్డి, సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, వైస్ ఎంపీపీ వడ్డె శ్రీనివాసులు, తాసీల్దార్ బాల్‌రెడ్డి, ఎంపీడీవో రవీంద్రబాబు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

అయిజ, జనవరి 24: అయిజ పట్టణంలోని 132/33 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో గురువారం మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5:30గంటల వరకు యార్డ్ మెయింటెనెన్స్, 132 బస్‌బార్ మొత్తం లైన్ క్లియరెన్స్‌తో విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిపివేస్తున్నట్లు అయిజ ఏడీఈ గోవిందు బుధవారం ప్రకటనలో తెలిపారు. 132/33 కేవీ సబ్ స్టేషన్‌లో మరమ్మతు కారణంగా అయిజ మండలంతోపాటు గట్టు, మల్దకల్, కేటీదొడ్డి, రాజోళి మండలాల్లోని 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్లకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని ఏడీఈ పేర్కొన్నారు. అయిజ మండలంలో అయిజ కొత్త, పాత సబ్‌స్టేషన్లు, వెంకటాపూర్, ఉప్పల, ఉత్తనూర్, టీటీదొడ్డి, చిన్నతాండ్రపాడు, టీటీదొడ్డి, మల్దకల్ మండలంలోని మద్దెలబండ, తాటికుంట, నాగర్‌దొడ్డి, గట్టు మండలంలో గట్టు, ఆలూర్, గొర్లఖాన్‌దొడ్డి, మిట్టదొడ్డి, మాచర్ల, ఇందువాసి, రాజోళి మండలంలో మాన్‌దొడ్డి, కేటీదొడ్డి మండలంలోని చింతలకుంట సబ్ స్టేషన్లకు విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని తెలిపారు.

వైభవంగా రాములోరి కల్యాణం

కోదండరామాలయంలో స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

ఇటిక్యాల, జనవరి 24: బీచుపల్లి క్షేత్రంలోని కోదండరామాలయంలో బుధవారం స్వామివారి కల్యాణ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు భువనచంద్ర, శిష్యబృందం వేద మంత్రోచ్చారణలతో కనులపండువగా నిర్వహించిన వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కానుకలు సమర్పించి మొక్కులు చెల్లించుకొన్నారు. కార్యక్రమాలను ఆలయ మేనేజర్ సురేందర్‌రాజు పర్యవేక్షించారు.

స్నేహితుడికి ఆర్థిక సాయం

ఖిల్లాఘణపురం, జనవరి 24 : మండలంలోని మానాజీపేటకు చెందిన చంద్రశేఖర్ అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న 1988 పదోతరగతి బ్యాచ్‌లో చంద్రశేఖర్‌తోపాటు స్నేహితులందరూ కలిసి రూ.50వేలు జమచేసి బుధవారం హైదరాబాద్‌లోని మల్లారెడ్డి దవాఖానకు వెళ్లి ఆర్థిక సాయం అందజేశారు. పూర్వ విద్యార్థులు హర్షవర్ధన్‌రెడ్డి, రామ్మోహన్ ఆర్థికసాయం అందజేయడంపై కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

ఆలయాలకు విరాళం

అలంపూర్, జనవరి 24: జోగుళాంబ, బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయాలకు బుధవారం కర్నూలు పట్టణానికి చెందిన ప్రభాకర్‌రెడ్డి, కవిత దంపతులు రూ.4లక్షల విరాళం అందజేశారు. ఇందుకు సంబంధించిన చెక్కును బుధవారం ఆలయంలో పాలక మండలి కమిటీ చైర్మన్ చిన్నకృష్ణయ్య నాయుడు, ఆలయ జూనియర్ అసిస్టెంట్ చంద్రయ్యచారి, ఆలయ ధర్మకర్త వెంకటనర్సింహారెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా దాతలకు ఆలయం తరపున తీర్థప్రసాదాలు అందజేశారు.

బహుమతులు అందజేస్తున్న వనపర్తి అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

హెచ్‌ఎంగా వ్యవహరించిన విద్యార్థిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

కలుగోట్లలో బాలికల దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థినులు, ఉపాధ్యాయులు

ఎరువుల నిల్వలు పెంచాలి

అయిజ, జనవరి 24: జిల్లాకు అవసరమైన ఎరువుల నిల్వలను పెంచాల్సిన అవసరం ఉందని అదనపు కలెక్టర్ శ్రీనివాసులును ఫర్టిలైజర్స్ వ్యాపారులు కోరారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఎరువుల నిల్వలు, సరఫరా పెంపు తదితర అంశాలపై చర్చించినట్లు ఫర్టిలైజర్స్ అసోసియేషన్ అధినేత యుగంధర్‌రెడ్డి తెలిపారు. రైతులకు అవసరమైన ఎరువులు, మందులను సకాలంలో దుకాణాలకు చేరేలా చూడాలని కోరినట్లు పేర్కొన్నారు. రైతులకు కావాల్సిన ఎరువులను నిల్వ చేసి, సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని అదనపు కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. అనంతరం జిల్లా వ్యవసాయశాఖ అధికారి గోవిందనాయక్‌ను కలిసి ఎరువుల సరఫరా, నిల్వలు తదితర అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో వ్యాపారులు ఆదినారాయణ, శేఖరాచారి, బ్రహ్మయ్యాచారి తదితరులు ఉన్నారు.

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శ్రీనివాసులు

రోడ్డు నిబంధనలు పాటించాలి

- గద్వాల ఎస్పీ రితి రాజ్

గద్వాల అర్బన్, జనవరి 24 : వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటించి విలువైన ప్రాణాలు కాపాడుకోవాలని ఎస్పీ రితి రాజ్ బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు.రోడ్డు భద్రతా వారోత్సవాలను పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లలో పోలీసులు వాహనదారులకు గులాబీ పువ్వు అందజేసి రోడ్డు నియమాలపై అవగాహన కల్పించారు. గతేడాది రోడ్డు ప్రమాదాల్లో 100 మంది చనిపోగా 148మంది గాయపడినట్లు వివరించారు.

హెల్మెట్‌దారులకు శుభాకాంక్షలు

అయిజ, జనవరి 24: వాహనాలు నడిపే డ్రైవర్లు రోడ్డు భద్రతా నిబంధనలు విధిగా పాటించాలని ఎస్సై నరేశ్‌కుమార్ డ్రైవర్లకు సూచించారు. బుధవారం పట్టణంలోని గద్వాల రహదారిలో ద్విచక్రవాహనాలు, కార్లలో ప్రయాణిస్తున్న వాహనదారులకు రోడ్డు భద్రతా నిబంధనలపై ఎస్సై అవగాహన కల్పించారు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా హెల్మెట్ ధరించిన వారిని అభినందిస్తూ గులాబీ పువ్వులను అందజేశారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

దీర్ఘకాలిక సెలవుల్లో డీఈవో

- ఇందిరకు అదనపు బాధ్యతలు

గద్వాలటౌన్, జనవరి 24 : జిల్లా విద్యాశాఖ అధికారిగా పూర్తిస్థాయి అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న సిరాజుద్దీన్ దీర్ఘకాలిక సెలవుపై వెళ్లారు. ఇందుకు గానూ విద్యాశాఖలో అదనపు డైరెక్టర్ బాధ్యతలు నిర్వహిస్తున్న ఇందిరకు జిల్లా విద్యాశాఖ అధికారిగా అదనపు బాధ్యతలను అప్పగిస్తూ పాఠశాల ఎడ్యుకేషన్ కమిషనర్ లింగయ్య ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆమె గురువారం బాధ్యతలు స్వీకరించనున్నారు. కాగా సిరాజుద్దీన్ దీర్ఘకాలిక సెలవు పెట్టడం వెనుక రాజకీయ ఒత్తిడిలు ఉన్నాయన్న చర్చ సాగుతున్నది.

గోల్డ్ మెడల్ సాధించిన సహస్రారెడ్డి

వనపర్తి టౌన్, జనవరి 24 : అనూస్ స్కూల్‌కు చెందిన చిన్నారి సహస్రారెడ్డి ఇంటర్‌నేషనల్ పోటీ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి రూ.2వేల నగదుతో పాటు గోల్డ్ మెడల్ సాధించింది. సైన్స్ ఒలంపియాడ్ వారు ఇంగ్లిష్, సైన్స్ , మ్యాథమెటిక్స్ సబ్జెక్టుల్లో చిన్న పిల్లలకు నిర్వహించే ఈ పోటీ పరీక్షలో గణితంలో 40మార్కులకు 39 మార్కులు సాధించడంతో పాటు రూ.1000 నగదును, అంతర్జాతీయస్థాయి సిల్వర్ మెడల్, సైన్స్ విభాగంలో 40మార్కులకు గాను 33 మార్కులు, ఇంగ్లిష్‌లో 40 మార్కులకు 39 మార్కులు సాధించి అంతర్జాతీయ స్థాయిలో 4వ ర్యాంకు సాధించింది. చిన్నారిని పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. సిల్వర్ మెడల్‌ను గణతంత్ర దినోత్సవ వేడుకల రోజు అందజేయనున్నారు.

ఉత్సాహంగా టాలెంట్ టెస్ట్

గోపాల్‌పేట, జనవరి 24 : మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులకు పాఠశాలల్లో బుధవారం చెకుముఖి సైన్స్ టాలెంట్ టెస్టు నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన టాలెంట్ టెస్టులో 52మంది విద్యార్థులు పాల్గొన్నట్లు హెచ్‌ఎం రమాకాంత్ తెలిపారు. స్కూల్ స్థాయిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఈనెల 27న స్థానిక ఉన్నత పాఠశాలలో మండల స్థాయి చెకుముఖి సైన్స్ టాలెంట్ టెస్టు ఉంటుందని, మండల స్థాయిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఫిబ్రవరి 3న వనపర్తి పట్టణంలో జిల్లా స్థాయి టాలెంట్ టెస్టు ఉంటుందన్నారు. అనంతరం చెకుముఖి టాలెంట్ టెస్టు పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయలక్ష్మి, సంధ్య, శేసయ్య, నాగరాజు, భీముడు, రాందేవ్‌రెడ్డి, యాదగిరి, అర్జున్ పాల్గొన్నారు.

విద్యార్థికి ప్రశంసాపత్రం

కొత్తకోట, జనవరి 24 : కొత్తకోట పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని మౌనిక సైన్స్ విజ్ఞాన మేళాలో ప్రతిభను చాటింది. ఆ విద్యార్థి ఇటీవలే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడంతో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ప్రశంసా పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎం నిర్మలాదేవి పాల్గొన్నారు.

‘ఎనిమియా ముక్త్ భారత్’ను విజయవంతం చేద్దాం



జమ్మిచేడు పాఠశాలలో విద్యార్థులకు రక్తపరీక్షలు చేస్తున్న వైద్యసిబ్బంది

గద్వాల రూరల్, జనవరి 24 : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎనిమియా ముక్త్ భారత్(రక్తహీనత లేని భారతదేశం) కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శశికళ అన్నారు. మండలంలోని జమ్మిచేడు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు రక్తహీనతపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో 60రోజులపాటు కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. జిల్లాలో 4 టీంలు ఉన్నాయని ప్రతి టీం ప్రతిరోజూ 100మంది విద్యార్థులకు రక్తపరీక్షలు నిర్వహించి చికిత్స అందజేస్తారన్నారు. కార్యక్రమంలో డాక్టర్ స్రవంతి, డాక్టర్ జయరాజు, ఏంజెల్ పాల్గొన్నారు.

చిన్నారుల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలి

- వనపర్తి డీఎంహెచ్‌వో సాయినాథ్

పెద్దమందడి, జనవరి 24 : చిన్నారులకు వేసే టీకాల వివరాలను ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని డీఎంహెచ్‌వో సాయినాథ్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం, మినిగిల్లలోని సబ్ సెంటర్‌ను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు సమయపాలన పాటించాలని, చిన్నారులు, గర్భిణులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. అదేవిధంగా సబ్ సెంటర్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డీఐవో పరిమళ, సూపర్‌వైజర్ ఓంప్రకాశ్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పంప్‌హౌస్ పరిశీలన

కొత్తకోట, జనవరి 24 : పట్టణ సమీపంలో పాలెం తాగునీటి పంప్‌హౌస్‌ను ఇరిగేషన్ అధికారులు బుధవారం పరిశీలించారు. వారం నుంచి పట్టణానికి నీటి ఎద్దడి ఉందని ప్రజలు కలెక్టర్‌కు విన్నవించడంతో ఆయన ఆదేశాల మేరకు డీఈ నాగేశ్వర్‌రావు, ఈఈ, ఏఈలు పరిశీలించారు. గతంలో పంప్‌హౌస్‌కు జనరేటర్ సాయంతో నీటిని అందించినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ సుకేశిని తెలిపారు. పది రోజుల వ్యవధిలో వేసవిని దృష్టిలో ఉంచుకొని వాగులోకి మంచినీటిని అందించాలని వారు అధికారులకు సూచించారు. అధికారుల వెంట మాజీ జెడ్పీటీసీ విశ్వేశ్వర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు, సిబ్బంది శివ, పెంటన్న, బాబా ఉన్నారు.

క్రీడల్లో రాణించాలి

పాన్‌గల్,జనవరి24: క్రీడాకారులు క్రీడాస్ఫూర్తిని అలవర్చుకొని పోటీల్లో రాణించాలని కేపీపీఎస్ జిల్లా అధ్యక్షుడు ఎం.భగత్ అన్నారు. ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో మండలంలోని రేమద్దుల గ్రామంలో జిల్లా స్థాయి క్రికెట్, ఖోఖో పోటీలను నిర్వహించగా విజేతలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.

సమన్వయంతో పనిచేయాలి

- ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి

పాన్‌గల్, జనవరి 24: ప్రజాసమస్యల పరిష్కారంలో ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి అధ్యక్షతన బుధవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వివిధ శాఖల అధికారులు ప్రగతి నివేదికను చదివి వినిపించారు. ఈసందర్భంగా పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు ఇరిగేషన్, వ్యవసాయం, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఈజీఎస్, ఐసీడీఎస్ తదితర శాఖల్లో నెలకొన్న సమస్యలు, అధికారుల పనితీరు, నిర్లక్ష్యంపై నిలదీశారు. ఈసందర్భంగా ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, మాట్లాడుతూ రానున్న వేసవి కాలం దృష్ట్యా గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేకశ్రద్ధ వహించాలని కోరారు. ఈనెల 31వరకు సర్పంచుల పదవీ కాలం ముగియనుందని, మరో ఆరు నెలలపాటు పదవీకాలం పొడిగించాలని సమావేశంలో తీర్మానం చేపట్టారు. అనంతరం సర్పంచులను శాలువాతో సన్మానించారు. సమావేశంలో జెడ్పీటీసీ లక్ష్మి, వైస్ ఎంపీపీ కవిత, కొల్లాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కిషన్ నాయక్, ఎంపీడీవో రఘురామ్, సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి

చదువుతోనే బంగారు భవిష్యత్

గట్టు, జనవరి 24 : చదువుతోనే బంగారు భవిష్యత్ ఉంటుందని, పదో తరగతి విద్యార్థులు చదువుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎంపీపీ విజయ్‌కుమార్ ఆకాంక్షించారు. స్థానిక కస్తూర్బా పాఠశాలలో పదో తరగతి విద్యార్థినులు, వారి తల్లిదండ్రులతో ముఖాముఖి కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. అంతకుముందు వారికి ఎగ్జామినేషన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఇది పరీక్షల సమయమని, ప్రతి నిమిషాన్ని చదువుకే కేటాయించాలన్నారు. పదిలో 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు రూ.5016 నగదు అందజేయనున్నట్లు ఎంపీపీ తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌వో గుంటి గోపిలత, ఎంపీటీసీ రంగస్వామి, సింగిల్‌విండో డైరెక్టర్ తిమ్మప్ప, నాయకులు బస్వరాజు, రామునాయుడు పాల్గొన్నారు.

కరెంట్ కోతలను నివారించాలి

వనపర్తి, జనవరి 24 : పట్టణ కేంద్రంలోని 6వ వార్డులో మంగళవారం రాత్రి నుంచి బుధవారం వరకు కరెంట్ రాలేదని, సమాచారం లేకుండా విద్యుత్ కోతలు విధించొద్దని కాంగ్రెస్ నాయకులు ఏఈ తులసికి బుధవారం వినతి పత్రం అందజేశారు. ఎండాకాలం రాకముందే విద్యుత్ కోతలు ఇలా ఉంటే ఇక ముమ్ముందు ఎలా ఉంటుందోనన్నారు. విద్యార్థులకు పరీక్షల సమయం దగ్గర పడుతుండటంతో చదువుకు ఆటంకం కలగకుండా విద్యుత్ సరఫరా చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రజలు, కాంగ్రెస్